**మంచిమాట**

నీ జీవితంలో రంగులు వెలిసిపోయినప్పుడు నీ చుట్టూ ఉన్నవాళ్ల అసలు రంగు బయటపడుతుంది.
తట్టుకుని నిలబడు చాలు.
నీ జీవితంలో ఇంద్రధనుస్సు తప్పక విరుస్తుంది.

# DD9 వార్త

తెలుగు దినపత్రిక

www.dd9vaartha.com | సంపుటి : 01 | సంచిక : 158 | ఆదివారం, 25, 2026 , | పేజీలు - 06 | వెల : 3/-


## డిసెంబర్ దెబ్బ ఇండిగోకు బిగ్ షాక్

**న్యూ ఢిల్లీ :** దేశీయ విమానయాన రంగ దిగ్గజం ఇండిగో మాతృసంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో నిరాశా జనక ఫలితాలను ప్రకటించింది. డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికానికి కంపెనీ నికర లాభం ఏకంగా 78 శాతం తగ్గి రూ. 549.1 కోట్లుగా నమోదైంది. గత ఏడాది ఇదే సమ యంలో కంపెనీ లాభం రూ. 2,448.8 కోట్లుగా ఉండటం గమనార్హం. ఈ ప్రభా వంతో స్టాక్ మార్కెట్?లో ఇండిగో షేర్లు సుమారు 4 శాతం వరకు నష్టపోయాయి. ఇండిగో లాభాలు భారీగా తగ్గడానికి ప్రధానంగా రెండు కారణాలను కంపెనీ పేర్కొంది. గతేడాది డిసెంబర్ ప్రారంభంలో విమాన సర్వీసుల్లో తలెత్తిన తీవ్ర అంతరా యాల వల్ల కంపెనీకి రూ. 577.2 కోట్ల మేర నష్టం వాటిల్లింది. . దీనికి తోడు కొత్త లేబర్ కోడ్ (కార్మిక చట్టాలు) అమలు చేయడం వల్ల మరో రూ. 969.3 కోట్ల భారం పడింది. మొత్తంగా ఈ క్యూ3లో కంపెనీపై సుమారు రూ. 1,546.5 కోట్ల వన్-టైమ్ భారం పడినట్లు వెల్లడించింది. విమానాల రద్దు, జాప్యం కారణంగా ప్రయాణికులు ఎదుర్కొన్న ఇబ్బందులకు గాను డీజీసీఏ ఇండిగోకు రూ. 22.2 కోట్ల జరిమానా కూడా విధించింది.

# తెలంగాణకు ఆత్మగా ఉన్న సింగరేణిపై కొన్ని కట్టుకథలు వస్తున్నాయి

**హైదరాబాద్ :** తెలంగాణకు ఆత్మగా ఉన్న సింగరేణిపై కొన్ని కట్టుకథలు వస్తు న్నాయన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సింగరేణి ఉద్యోగుల మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసేలా కథనాలు, పుకార్లు వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్టుబడులు అంటూ ఒక పత్రిక రాసిన విషపు కథనంతో వివాదం మొదలైందని గుర్తు చేశారు. కట్టుకథలు, ఊహాగానాలతో రోజుకో కథ వండివారుస్తున్నారని, ఏ దోపిడీదారు కోసమే, ఎవరి ప్రయోజనాల కోసమో ఈ కథ నాలు వస్తున్నట్లు అనిపిస్తోందని, కొద్దిమందికి లబ్ధి చేసేందుకు సింగరేణిలో సైట్ విజిట్ అనే నిబంధన పెట్టారని ఊహించుకుని రాశారని తెలిపారు. అనుకున్న వ్యక్తులకు టెండర్లు ఇచ్చేందుకే నిబంధనలు మార్చారని కథలు అల్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సైట్ విజిటింగ్ అనేది తనకు మేలు జరిగేందుకే పెట్టా రని రాశారని, ఒక పత్రిక కథనం ఆధారంగా మరో నేత ఒక లేఖ రాశారని పేర్కొన్నారు.సింగరేణి అనేది ఒక అటానమస్ సంస్థ అని, సింగరేణి సంస్థలో ప్రతి నిర్ణయం మంత్రిమండలి వద్దకు రాదని భట్టి విక్రమార్క తెలిపారు. సింగరేణి సంస్థ ప్రోసీ జర్స్ ప్రకారమే నిర్ణయాలు జరుగుతాయని అన్నారు. ఆరోపణలు రాగానే టెండర్లు రద్దు చేయాలని చెప్పి వెళ్లిపోయానని, తర్వాత అయినా తప్పు గ్రహించి మార్చుకుంటారని భావించానని తెలిపారు.తెలంగాణకు ఆత్మగా ఉన్న సింగరేణిపై కొన్ని కట్టుకథలు వస్తున్నాయి : భట్టి విక్రమార్క సైట్ విజిట్ అనే నిబంధన కోల్ ఇండియా 2018లో పెట్టిందని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. కోల్ ఇండియా నిబంధన ప్రకారమే సైట్ విజిట్ తప్పని




సరి అని సింగరేణి సంస్థ 2021లో పెట్టిందని అన్నారు. 2018, 2021లో తాము అధికారంలో ఉన్నామా అని ప్రశ్నించారు. సెంట్రల్ మైనింగ్, డిజైనింగ్ అండ్ ప్లానింగ్ అనే సంస్థ సైట్ విజిట్ అనే నిబంధన పెట్టిందని, కేంద్ర ఆధీనంలోని ఎన్ఎండీసీ కూడా 2021లో బిడ్డర్లు సైట్‌విజిట్ సర్టిఫికెట్ అప్‌లోడ్ చేయాలని నిబంధన పెట్టిందని అన్నారు.దేశంలోని చాలా కేంద్ర ప్రభుత్వ సంస్థలు, రాష్ట్ర సంస్థలు సైట్ విజిట్ నిబంధనలు అమలు చేస్తున్నాయని, అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ రైల్వే, హిందూస్థాన్ కాపర్ లిమిటెడలోనూ ఇదే నిబంధన ఉందని, కాంట్రాక్టర్, వెండర్ సైట్ విజిట్ చేయాలని హెచ్‌పీసీఎల్‌లోనూ ఉందని గుర్తు చేశారు."తెలంగాణ ఆస్తులు పరిరక్షించడం నా బాధ్యత. సింగరేణి ప్రాంతంలో మండుటెండల్లో పాదయాత్ర చేశాను. మంచి క్వాలిటీ ఉన్న బొగ్గు గనులను సింగరేణి సంస్థ దక్కించుకునేలా కృషి చేస్తున్నాం. సింగరేణి సంస్థ కేవలం బొగ్గుకే పరిమితం చేయకుండా కీలక ఖనిజాల మైనింగ్ చేపట్టేలా చేసు న్నాం. నా పరువు, ప్రతిష్టకు భంగం కలిగేలా తప్పుడు కథనాలు రాశాను. 40 ఏళ్లుగా నేను సంపాదించుకున్న ప్రతిష్టను ఒక్క కథనంలో భంగం చేస్తానంటే ఊరుకోను. ఇప్పటికైనా వాస్తవం తెలుసుకుని తప్పు ఒప్పుకుంటారని ఆశిస్తున్నా."- భట్టి విక్రమార్క, డిప్యూటీ సీఎంటెండర్లు దక్కించుకున్నది బీఆర్ఎస నేతలే : సైట్ విజిట్ అనే నిబంధన దేశంలో ఎక్కడా లేదన్నట్లు దుష్ప్రచారం చేశారని, ఒక పత్రిక దురుద్దేశంతో రాసిన కథనం ఆధారంగా ఒక నేత లేఖ రాశారని గుర్తు చేశారు. టెండర్లు రద్దు చేయకపోతే ప్రజల్లో అపోహలు పెరుగుతాయని వెంటనే రద్దుకు ఆదేశించానని గుర్తు చేశారు. మైనింగ్ సంస్థల్లో వాహనాలు నడుపుతున్న వారికి డీజిల్‌పై పన్ను మినహాయింపు దేశంలో ఎక్కడా లేదని, డీజిల్ చోరీ జరగకుండా చూడాలని ఆదేశించానని, నైనీ కోల్ బ్లాక్‌కు బీఆర్ఎస్ హయాంలోనే టెండర్లు పిలిచారని అన్నారు. సింగరేణిలో మొత్తం 25 కాంట్రాక్టులు జరిగేతే 20 టెండర్లు బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని, సృజన్‌రెడ్డి మామ ఉపేందర్?రెడ్డిని బీఆర్ఎస్‌లో చేర్చుకున్నది వాళ్లేనని, కాంట్రాక్టుల ఆశ చూపి కందాల ఉపేందర్‌రెడ్డిని బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారని తెలిపారు.


# నైనీ కోల్ టెండర్లు వివాదం
## కేంద్ర బృందం దర్యాప్తు ప్రారంభం




**హైదరాబాద్, జనవరి 24:** నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల వివాదంపై కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు చేపట్టింది. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డిఆదేశాల మేరకు ఇద్దరు సభ్యుల సాంకేతిక కమిటీ సింగరేణి భవనానికి చేరుకుని విచారణను ప్రారంభించింది. సీఎస్ఆర్ నిధుల వినియోగం, టెండర్ నిబంధనలు వంటి అంశాలపై కేంద్ర బృందం ఆరా తీస్తోంది. సింగరేణి సీఎండీ కృష్ణ భాస్కర్ వద్ద ఈ బృందం వివరాలు సేకరిస్తోంది. (శుక్రవారం) రాత్రి 7 గంటలపాటు విచారణ జరిపింది. నేడు మరోసారి విచారణ చేపట్టిన బృందం వచ్చే సోమవారం తన నివేదికను కేంద్రానికి సమర్పించనుంది.కాగా.. నైనీ బొగ్గు గని టెండర్ నోటిఫికేషన్?లో సైట్ విజిట్ సర్టిఫికేట్ నిబంధన సరికాదని, అక్రమాలకు దారి తీస్తుందని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో టెండర్లను రద్దు చేయాలని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించిన విషయం తెలిసిందే. అలాగే నైనీ బొగ్గు బ్లాక్ టెండర్లలో అవినీతి ఆరోపణలపై స్పందించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. సమగ్ర విచారణకు సాంకేతిక కమిటీని ఏర్పాటు చేశారు.ఇద్దరు సభ్యులతో కూడిన కేంద్ర బొగ్గు శాఖ అధికారుల బృందంతో కమిటీ ఏర్పాటైంది. బొగ్గు శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చేతనా శుక్లా, బొగ్గు శాఖ టెక్నికల్ డైరెక్టర్ మారపల్లి వెంకటేశ్వర్లు ఈ బృందంలో సభ్యులుగా ఉన్నారు. ఈ బృందం సింగరేణిలో పర్యటించి.. నైనీ కోల్ బ్లాక్ టెండర్ రద్దుకు గల కారణాలపై విచారణ జరిపి, ఆ నివేదికను మూడు రోజుల్లో అందజేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.

# పారిశుధ్యం ప్రతి ఒక్కరి జీవన విధానం కావాలి

**తిరుపతి, జనవరి 24:** స్వచ్ఛాంధ్ర కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదని.. అది మన జీవన విధానంగా మారాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం నగరిలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. నిరంతరం ప్రజాసేవలో పాల్గొని సమస్యలను పరిష్కరించాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, స్వచ్ఛ భారత్ స్ఫూర్తితో స్వచ్ఛాం ధ్రను మరింత బలోపేతం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం వదిలివెళ్లిన లెగసీ వేస్ట్‌ను ఏడాదిన్నరలో పూర్తిగా తొలగించామని చంద్రబాబు తెలిపారు.స్వచ్ఛమైన ఆలోచనలతోనే భవిష్యత్.పట్టణాల్లో ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ చేస్తున్నామని, చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. విశాఖపట్నం, గుంటూ రులో ఇప్పటికే ప్లాంట్లు పనిచేస్తున్నా యన్నారు. రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులోనూ నూతన ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపా రు. డ్వాక్రా సంఘాలు తయారుచేసిన కంపోస్ట్?ను రైతులకు సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. చెడు ఆలోచనలతో నేరస్తులు రాజకీయాలు చేస్తే ఏమవుతుందో చూశామని, స్వచ్ఛమైన ఆలోచనలు ఉంటేనే భవిష్య త్తు ఉంటుందని సీఎం అన్నారు.ఓడీఎఫ్ ప్లస్ దిశగా అడుగులు.ఐదేళ్లలోనే ప్రపంచంలో అగ్రస్థానంలో ఉండేలా స్వచ్ఛాంధ్రను తీర్చిదిద్దుతామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఏడాది నుంచి ఉద్యమంగా స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్రను నడిపిస్తున్నామని చెప్పారు. మార్చి నాటికి 1.12 కోట్ల టన్నుల చెత్తను పూర్తిగా తొలగిస్తామని చెప్పారు. 2018లో ఆంధ్రప్రదేశ్ ను ఓడీఎఫ్(ఓపెన్ డిఫెకేషన్ ఫ్రీ)గా నిలబెట్టామని, ఇప్పుడు ఓడీఎఫ్ ప్లస్ దిశగా అడుగులు వేస్తున్నామని సీఎం పేర్కొన్నారు.నగరిలో విస్తృత పర్యటనఅంతకముందు.. నగరి నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు



విస్తృత పర్యటన చేపట్టారు. స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు చంద్రబాబు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా నగరి చేరుకున్నా రు. ఈ కార్యక్రమంలో భాగంగా చెత్త సేకరణ ప్రచార రథాలను ఆయన ప్రారంభించారు. పారిశుద్ధ్య కార్మికులకు శానిటరీ పరికరాలను అందజేసి, ఉత్తమ ప్రతిభ కనబర్చిన కార్మికులను అభినందించారు.ఆ తర్వాత స్టాల్స్?ను సందర్శించిన సీఎం.. ప్రకృతి వ్యవసాయం విషయంలో అధికారులను ప్రశ్నించారు. వారి సమాధానాలు సంతృప్తికరంగా లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. నగరికి 5000 ఎకరాలతో ఎకనమిక్ క్లస్టర్ ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సోమశిల నుంచి స్వర్ణముఖి ప్రాజెక్టు పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాశ్ మాట్లాడుతూ.. తమ నియోజకవర్గానికి కృష్ణమ్మ నది నీటిని తీసుకురావాలని కోరారు. తాగునీటిలో రంగు కలుస్తున్న సమస్య ఉందని, దానికి త్వరితగతిన పరిష్కారం చూపాలని సీఎంను కోరారు ఎమ్మెల్యే.

## డిసెంబర్ దెబ్బ ఇండిగోకు బిగ్ షాక్

**న్యూ ఢిల్లీ :** దేశీయ విమానయాన రంగ దిగ్గజం ఇండిగో మాతృసంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో నిరాశా జనక ఫలితాలను ప్రకటించింది. డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికానికి కంపెనీ నికర లాభం ఏకంగా 78 శాతం తగ్గి రూ. 549.1 కోట్లుగా నమోదైంది. గత ఏడాది ఇదే సమ యంలో కంపెనీ లాభం రూ. 2,448.8 కోట్లుగా ఉండటం గమనార్హం. ఈ ప్రభా వంతో స్టాక్ మార్కెట్?లో ఇండిగో షేర్లు సుమారు 4 శాతం వరకు నష్టపోయాయి. ఇండిగో లాభాలు భారీగా తగ్గడానికి ప్రధానంగా రెండు కారణాలను కంపెనీ పేర్కొంది. గతేడాది డిసెంబర్ ప్రారంభంలో విమాన సర్వీసుల్లో తలెత్తిన తీవ్ర అంతరా యాల వల్ల కంపెనీకి రూ. 577.2 కోట్ల మేర నష్టం వాటిల్లింది. . దీనికి తోడు కొత్త లేబర్ కోడ్ (కార్మిక చట్టాలు) అమలు చేయడం వల్ల మరో రూ. 969.3 కోట్ల భారం పడింది. మొత్తంగా ఈ క్యూ3లో కంపెనీపై సుమారు రూ. 1,546.5 కోట్ల వన్-టైమ్ భారం పడినట్లు వెల్లడించింది. విమానాల రద్దు, జాప్యం కారణంగా ప్రయాణికులు ఎదుర్కొన్న ఇబ్బందులకు గాను డీజీసీఏ ఇండిగోకు రూ. 22.2 కోట్ల జరిమానా కూడా విధించింది. కంపెనీ ఫలితాలు అంచనాల కంటే దారుణంగా ఉండటంతో మదుపర్లు షేర్ల అమ్మకాలకు మొగ్గు చూపారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి సింగరేణిని దోచుకుంటున్నాయి

**హైదరాబాద్, జనవరి24 :** కాంగ్రెస్ బీఆర్ఎస్ కలిసి సింగరేణిని దోచుకుం టున్నాయని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ షాకింగ్ కామెంట్స్ చేశారు. గతంలో కేసీఆర్ కుటుంబమే సింగరేణిని దోచుకుందని ఆరోపిం చారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాల యానికి విచ్చేసిన ఆయన.. మీడియా తో చిట్‌చాట్ నిర్వహించారు. కాంగ్రెస్ పాలనలో మంత్రులు, దళారులు దోచుకుంటు న్నారని ఆరోపించారు.



అందుకే ఒకరి అవినీతిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అవినీతిపై బీఆర్ఎస్ లేఖ రాస్తే.. బీఆర్ఎస్ అవినీతిపై కూడా విచారణ జరుపుదామా అని మంత్రి మల్లు భట్టి విక్రమార్క చెబుతున్నారని ప్రస్తావించారు.దోపిడీపై విచారణ జరపాలి.సింగరేణిలో రెండు పార్టీలు దోచుకున్న దోపిడీపై విచారణ జరపాలని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. 2014 నుంచి ఇప్పటివరకు సింగరేణిలో గనుల కేటాయింపు, జరిగిన దోపిడీపై శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణలో జరిగిన దోపిడీపై మాట్లాడుతుంటే.. గుజరాత్‌ను ఎందుకు లాగుతున్నారని ప్రశ్నించారు. సింగరేణి కార్మికులు పోరా టాలు చేసి తెలంగాణ సాధించుకుంటే.. ఉమ్మడి రాష్ట్రంలో కంటే ఎక్కువ గనుల దోపిడీ ఇప్పుడు కొనసాగుతోందని ఆరోపించారు. సింగరేణిపై ఆరోపణలు, ప్రత్యారోపణలతో టైంపాస్ చేయొద్దని బండి అన్నారు. సింగరేణి అవకతవకలకు సంబంధించిన రికార్డులన్నీ వెంటనే సీజ్ చేయాలని కోరారు. లేనిపక్షంలో అవి తారుమారు చేసే ప్రమాదముందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభు త్వానికి చిత్తశుద్ధి ఉంటే సింగరేణికి చెల్లించాల్సిన రూ.42 వేల కోట్లు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు.సింగరేణిని అప్పుల పాల్జేసింది.'కేసీఆర్ పాలనలో సింగరేణిని దోచుకుంది ఆయన కుటుం బమేనని బండి సంజయ్ విమర్శించారు. ఆ సొమ్ముతోనే బీఆర్ఎస్‌ను ఇన్నాళ్లూ నడిపించారని ఆరోపించారు. 'రూ.42 వేల కోట్ల సింగరేణి సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం దోచుకుంది. సింగరేణిని అప్పుల పాల్జేసింది. ఎన్నికలకు ముందు సింగరేణిని లాభాల్లోకి తెస్తామంటారు.

# సిట్ విచారణతో ఉక్కిరిబిక్కిరి
### - ఎర్రవల్లి ఫాంహౌస్‌కు కేటీఆర్, హరీశ్



**హైదరాబాద్, జనవరి 24:** మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు (శనివారం) మధ్యాహ్నం ఎర్రవల్లి ఫాంహౌస్‌కు వెళ్లనున్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కేటీఆర్, హరీశ్‌రావు సహా ముఖ్య నేతలు సమావేశం కానున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణలతో బీఆర్ఎస్ నాయకత్వం ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఇప్పటికే ఈ కేసుకు సంబంధించి కేటీఆర్, హరీశ్ రావులను సిట్ విచారించిన విషయం తెలిసిందే. గులాబీ బాస్‌కు కూడా సిట్ నోటీసులు ఇచ్చే అవకాశం ఉందని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సిట్ దూకుడు, భవిష్యత్ కార్యాచరణపై కేసీఆర్‌తో బీఆర్ఎస్ నేతలు చర్చించనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ నేతలకు మాజీ సీఎం కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నట్లు సమాచారం.

# భారత్‌పై టారిఫ్‌లు తగ్గించే యోచనలో అమెరికా

**న్యూ ఢిల్లీ :** ప్రభుత్వం భారత్‌కు శుభవార్త చెప్పే సూచనలు కనిపిస్తున్నాయి. భారత వస్తువుల దిగుమతులపై విధిస్తున్న భారీ సుంకాలను వైట్‌హౌస్ తగ్గించే యోచనలో ఉంది. ఈ విషయాన్ని అమెరికా ఆర్థిక శాఖ మంత్రి స్కాట్ బెసెంట్ పరోక్షంగా వెల్లడించారు. ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో రష్యాపై అమెరికా ఆంక్షలు విధించింది. అయినప్పటికీ భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేసింది. దీనిపై డొనాల్డ్



ట్రంప్ ప్రభుత్వం అసహనం వ్యక్తం చేస్తోంది. రష్యా నుంచి ఆయిల్ కొంటున్నందుకు భారత్‌పై ఒత్తిడి తెచ్చేలా కఠిన నిర్ణయం తీసుకుంది. సాధారణ పన్నులతో పాటు అదనంగా 25 శాతం సుంకాన్ని విధించింది. దీంతో ప్రస్తుతం అమెరికాకు వెళ్లే భారత వస్తువులపై ఏకంగా 50 శాతం పన్నులు అమలవుతున్నాయి.అయితే, ఇటీవల కాలంలో భారత్ రష్యా నుంచి ముడి చమురు దిగుమతులను గణనీయంగా తగ్గించుకుంది. ఈ మార్పును అమెరికా సానుకూలంగా తీసుకుంది. రష్యా ఆయిల్ కొనొద్దన్న తమ లక్ష్యం నెరవేరినట్లేనని మంత్రి బెసెంట్ అభిప్రాయపడ్డారు. ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, "రష్యా చమురు కొనుగోళ్లను భారత్ తగ్గించడం భారీ విజయం. ఆ కారణంతో విధించిన అదనపు టారిఫ్?లు ఇంకా అమల్లో ఉన్నాయి. ఇప్పుడు వాటిని తొలగించడానికి ఒక మార్గం దొరికిందని భావిస్తున్నాను" అని వ్యాఖ్యానించారు.

# మేడారం కిటకిట
### - ఒక్కరోజే 3 లక్షల మందికు పైగా భక్తులు

**తాడ్వాయి(ములుగు):** మేడారం మహా జాతరకు మరో ఐదు రోజుల వ్యవధే ఉంది. ముందస్తు మొక్కులు చెల్లించుకోవడానికి భక్తులు పెద్దఎత్తున మేడారం తరలివస్తు న్నారు. మహా జాతరను తలపించేలా ప్రధాన కూడళ్లు, గద్దెలు, జంపన్నవాగు స్నాన ఘట్టాలు, తలనీలాలు సమర్పించే కల్యాణకట్టలు, ఆర్టీసీ బస్టాండ్, పార్కింగ్ స్థలాలు, విడిది చేస్తే అటవీ ప్రాంతాల్లో భక్తజనంతో శుక్రవారం రద్దీగా మారాయి. 3 లక్షల మందికి పైగా భక్తులు



ప్రైవేటు, ఆర్టీసీ వాహనాల్లో తరలివచ్చారు. దీంతో రోడ్లపై వాహనాలు బారులు తీరాయి. సమ్మక్క, సారలమ్మలకు ముందస్తు మొక్కులు చెల్లించుకోవడానికి వచ్చిన భక్తులతో మేడారం పరిసరాలన్నీ జనసంద్రంగా మారాయి.వనదేవతలకు మొక్కుల్లో భాగంగా భక్తులు ముం దుగా జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించారు. కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు. అధికారులు ఏర్పాటు చేసిన క్యూలైన్ల ద్వారా ఎత్తు బంగారం(బెల్లం) నెత్తిన మోస్తూ కాలినడకన దేవస్థానంలోని తల్లుల గద్దెలకు చేరుకున్నారు. ఆదివాసీల ఆచార సంప్రదాయాలలో చీరె, సారె, పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, కొబ్బరికాయలు, బెల్లం, ఒడిబియ్యం, యాట మొక్కులను చెల్లించుకుని తల్లీ సల్లంగా చూడు.. మహా జాతరకు వస్తాం అని వేడుకున్నారు.

# క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ అమలుపై ప్రైవేట్ ఆసుపత్రులతో సమావేశం

**- రిజిస్ట్రేషన్ తప్పనిసరి -- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**









**కామారెడ్డి,జనవరి 24(డిడి9 వార్త):** సమీకృత జిల్లా అధికారుల సముదాయం కామారెడ్డిలో జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన శనివారం క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్--2010 అమలుపై ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు, డాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు తప్పనిసరిగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్--2010 ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ చేయకుండా ఆసుపత్రులు నిర్వహిస్తే ఫైన్, పెనాల్టీలు విధిస్తూ నోటీసులు జారీ చేయాలని డీఎంహెచ్ఓను ఆదేశించారు. అన్?రిజిస్టర్డ్ ఆసుపత్రుల నివేదికలను డీఆర్ఏ కమిటీకి సమర్పించి, జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ ఆమోదం మేరకు చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని, రోగులకు సరైన చికిత్స అందించాలని తెలిపారు. రోగుల నుంచి వసూలు చేసే ఫీజులు రిజిస్ట్రేషన్ సమయంలో డీఆర్ఏ కమిటీకి సమర్పించిన ప్రైస్ లిస్ట్, ప్రొసీజర్?ల ప్రకారమే వసూలు చేయాలని ఆదేశించారు. అనుమతి పొందిన ఆసుపత్రుల్లో డాక్టర్లు లేదా సిబ్బంది మార్పులు జరిగితే వాటిని తప్పనిసరిగా జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీకి తెలియజేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలో డాక్టర్లకు ఉన్న గౌరవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదని, మానవతా దృక్పథంతో రోగులకు సేవలందించాలని సూచించారు. ఫీజుల విషయంలో స్పష్టత పాటించాలని, డాక్టర్లకు ఏవైనా సమస్యలు ఉంటే ఐఎంఏ అసోసియేషన్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు ప్రతినిధిత్వం అందించవచ్చని తెలిపారు. డీఎంహెచ్ఓ డాక్టర్ విద్యా మాట్లాడుతూ, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్--2010 నిబంధనలు ఉల్లంఘించిన ఆసుపత్రులపై రూ.50 వేల నుంచి రూ.5 లక్షల వరకు జరిమానా విధించడంతో పాటు, అవసరమైతే ఆసుపత్రిని సీజ్ చేయడం, క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతినెల డీఎంహెచ్ఓ కార్యాలయానికి స్కానింగ్ రిపోర్టులు, సి-సెక్షన్ రిపోర్టులు, అబార్షన్ రిపోర్టులు తదితర అవసరమైన నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. సమావేశంలో కొన్ని ఆసుపత్రుల యాజమాన్యాలు, తామే రిపోర్టర్లమని చెప్పుకొని పత్రికలు, యూట్యూబ్ చానళ్ల పేరుతో కొందరు ఇబ్బందులకు గురిచేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఏ ఆసుపత్రికి సంబంధించిన విషయాలు ప్రచురించే ముందు ఆసుపత్రి యాజమాన్యం లేదా డాక్టర్ల వివరణ తీసుకున్న తర్వాతే ప్రచురించాలని సూచించారు. ఈ సమావేశంలో శిరీష (పీఓ--డీఆర్ఏ), డాక్టర్ వెంకట్ స్వామి, డెమో వేణుగోపాల్, చలపతి (హెచ్ఓ) తదితర అధికారులు, ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు, పాల్గొన్నారు.

# భాజపా గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు శ్రమించాలి



**నిజామాబాద్ జిల్లా జనవరి 24(డీడీ9 వార్త) :** భీంగల్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు (బోదిరే గల్లీ) అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిందని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తాము పని చేస్తామని భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు నీలం చిన్న గంగాధర్, దయ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం వార్డులో వారు గడపగడపకూ వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కో-ఆర్డినేటర్ గంగమోహన్ మాట్లాడుతూ.. స్థానిక పాలకులు వార్డు అభివృద్ధిని విస్మరించారని, కనీస మౌలిక సదుపాయాల కల్పనలో విఫలమయ్యారని విమర్శించారు. బూత్ ఇంచార్జ్? యెలాల వెంకటరెడ్డి సమన్వయంతో వార్డులోని ప్రతి ఓటరును కలిసి మార్పు అవశ్యకతను వివరిస్తున్నట్లు తెలిపారు. బోదిరే గల్లీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, మురుగునీరు రోడ్లపైకి వస్తుండటంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల వేళ బూత్ స్థాయిలో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి, ఓటర్లకు అవగాహన కల్పించాలని యెలాల వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక ప్రజల నుంచి అభ్యర్థులకు సానుకూల స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని చేశారు.

# భీమ్‌గల్ సర్వసమాజ్ అభివృద్ధి కమిటీ కార్యవర్గం ఎన్నిక



**నిజామాబాద్ జిల్లా జనవరి 24(డీడీ9 వార్త) :** భీమ్?గల్ పట్టణ సర్వసమాజ్ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కమిటీ అధ్యక్షుడిగా పతాని కృష్ణ, ఉపాధ్యక్షుడిగా రఘు, కోశాధికారిగా భూమేష్, రైటర్?గా రాజు ఎన్నికయ్యారు. భీమ్?గల్ పట్టణ అభివృద్ధి, సర్వసమాజ సంక్షేమం, ఐక్యతతో కూడిన కార్యక్రమాల అమలే లక్ష్యంగా పని చేస్తామని అధ్యక్షుడు పతాని కృష్ణ తెలిపారు. అన్ని వర్గాలను కలుపుకొని పట్టణాభివృద్ధికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో రంజాన్ పండుగ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**









**కామారెడ్డి, జనవరి 24(డిడి9 వార్త):** రానున్న రంజాన్ పండుగను శాంతియుతంగా, సుహృద్భావ వాతావరణంలో జరుపుకునేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శనివారం కామారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని మినీ సమావేశ మందిరంలో రంజాన్ పండుగ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రంజాన్ పండుగ సందర్భంగా నమాజ్‌లు, ఇఫ్తార్ విందులు ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా సాగేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. మసీదులు, ఈద్గాల వద్ద తాగునీరు, విద్యుత్, పారిశుధ్య సౌకర్యాలు సమృద్ధిగా కల్పించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రార్థనల సమయంలో భద్రతా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని పేర్కొన్నారు. రంజాన్ మాసంలో నిబంధనల ప్రకారం ఇఫ్తార్ విందుల నిర్వహణకు మత పెద్దల సహకారం అవసరమని తెలిపారు. రంజాన్ నెలంతా ముస్లిం సోదర సోదరీమణులు ఆధ్యాత్మిక చైతన్యం, క్రమశిక్షణతో ఉపవాస దీక్షలు పాటిస్తారని, అందుకు అనుగుణంగా షాపులు, వ్యాపార సముదాయాలు 24 గంటలు తెరిచి ఉంచేందుకు అనుమతులు, సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీఓ వీణ, మత పెద్దలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్‌తో ఎమ్మెల్యే రోడ్డు భద్రతకు బాన్సువాడలో గట్టి సందేశం

**- అరైవ్ - అలైవ్ ర్యాలీలో ముందుండి నడిపించిన పోచారం శ్రీనివాసరెడ్డి**





**బాన్సువాడ,జనవరి 24(డిడి9 వార్త):** బాన్సువాడ పట్టణ రహదారులు శనివారం సాయంత్రం ఒక అసాధారణ దృశ్యానికి సాక్ష్యంగా నిలిచాయి. ప్రజలకు ఉపదేశాలకే పరిమితం కాకుండా తానే ఆదర్శంగా నిలుస్తూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాన్ని నడిపారు. అరైవ్ - అలైవ్ మీ రక్షణే మా బాధ్యత రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొనడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ప్రొఫెసర్ జయశంకర్ మినీ స్టేడియం వరకు సాగిన ఈ ర్యాలీ రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచే దిశగా కీలక అడుగుగా నిలిచింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు కూడా పాల్గొని ప్రజలకు భద్రతపై స్పష్టమైన సందేశం అందించారు. ర్యాలీ సందర్భంగా బాన్సువాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, రూరల్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య, పోలీసు అధికారులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం మాట్లాడిన పోచారం శ్రీనివాసరెడ్డి, "రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు... ఇది ప్రతి పౌరుడి ప్రాణాలతో ముడిపడిన బాధ్యత" అని స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదాలకు మూలమని హెచ్చరిస్తూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ఐఎస్ఐ ప్రమాణాల హెల్మెట్లు ధరించాలని, వెనుక కూర్చునే వ్యక్తికీ హెల్మెట్ తప్పనిసరి అని తెలిపారు. అలాగే లైసెన్స్, నైపుణ్యం లేకుండా వాహనం నడపకూడదని, 18 ఏళ్ల లోపు పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా యువత బాధ్యతాయుతంగా వ్యవహరించి రహదారి ప్రమాదాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. బాన్సువాడలో నిర్వహించిన ఈ అరైవ్ - అలైవ్ కార్యక్రమం, ఒక రోజు అవగాహన కార్యక్రమంగా కాకుండా ప్రాణాలను కాపాడే ఉద్యమంగా మారాలన్న ప్రజల్లో కలిగించింది.

# నేషనల్ గర్ల్ చైల్డ్ డే సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం

**- ఆడపిల్లలకు జన్మనిచ్చిన కుటుంబాలు అదృష్టవంతులు : జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**









**కామారెడ్డి, జనవరి 24(డిడి9 వార్త):** నేషనల్ గర్ల్ చైల్డ్ డే సందర్భంగా భేటీ జన్మోనోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆడపిల్లలకు జన్మనిచ్చిన కుటుంబాలకు ఇన్ఫాంట్ బేబీ కిట్లు, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆడపిల్లలకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు నిజంగా అదృష్టవంతులని అభినందించారు. నేటి సమాజంలో ఆడపిల్లలు విద్య, క్రీడలు, ఉద్యోగ రంగాల్లో విశేష ప్రతిభ కనబరుస్తూ ఉన్నత స్థాయిల్లో రాణిస్తున్నారని తెలిపారు. గర్ల్ చైల్డ్ ఎంపవర్?మెంట్?లో భాగంగా డిజిటల్ ఎడ్యుకేషన్, కెరీర్ భద్రత, నైపుణ్యాభివృద్ధి అంశాలపై తల్లిదండ్రులు ప్రతి దశలో పిల్లలకు సహకారం అందించాలని సూచించారు. ఆడపిల్లల విద్య, ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రమీల మాట్లాడుతూ, మహిళా సాధికారత కేంద్రం ద్వారా జిల్లాలో నిర్వహిస్తున్న అవగాహన సదస్సులు, మహిళలకు అందిస్తున్న వివిధ ఉపాధి శిక్షణ కోర్సుల వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేందర్, ఆర్డీవో వీణ, హాస్పిటల్స్ సూపరిండెంట్ డా. అరుణ్ భాస్కర్ రావు, మహిళా సాధికారత సిబ్బంది శారద, తులసి, సౌందర్య, అరుణ్ కుమార్ స్వామి, హాస్పిటల్స్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, గైనకాలజీ విభాగం డాక్టర్ రేఖ, హెడ్ నర్స్ సోనియా ప్రసన్న, నర్సులు తదితరులు పాల్గొన్నారు.

# క్రాకర్స్ అక్రమ నిల్వపై కఠిన చర్యలు

**క్రాకర్స్ అక్రమ నిల్వతో అగ్ని ప్రమాదం నివారణ చర్యలు చేపట్టాలి**
**కామారెడ్డిలో ఫైర్ స్టేషన్?లో అధికారులతో సమీక్ష సమావేశం**



**కామారెడ్డి, జనవరి 24(డిడి9 వార్త):** తెలంగాణ అగ్నిమాపక, విపత్తు ప్రతిస్పందన, అత్యవసర మరియు పౌర రక్షణ శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి టౌన్?లోని రామమందిర్ రోడ్డులో శ్రీ గణేష్ సూపర్ మార్కెట్ వద్ద 22 జనవరి 2026 తెల్లవారుజామున రెండున్నర గంటలకు అగ్ని ప్రమాదంచోటుచేసుకుంది. సంఘటన సమయంలో భారీ మంటలు, పేలుళ్లతో మంటలు వేగంగా వ్యాపించాయి. ఆవరణలో అనధికారికంగా ఫైర్ క్రాకర్లను నిల్వ చేయడం వల్లే ప్రమాదం సంభవించినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. నివాస ప్రాంతానికి సమీపంలో ఉన్నందున ఈ ఘటన ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు తీవ్రమైన ముప్పుగా మారింది. అయితే అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను అదుపులోకి తీసుకురావడంతో పెద్దగా నష్టం జరగలేదని అధికారులు తెలిపారు. పోలీసు అధికారుల సమన్వయంతో అగ్నిమాపక చర్యలు చేపట్టి పరిస్థితిని పూర్తిగా నియంత్రించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రజల భద్రతను కాపాడాలనే లక్ష్యంతో ముందుజాగ్రత్త చర్యలు తీసుకునేందుకు కామారెడ్డి ఫైర్ స్టేషన్?లో ఏఎస్పీ చైతన్య రెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి ఆర్. సుధాకర్?తో పాటు ఇతర సంబంధిత అధికారుల సమక్షంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నివాస ప్రాంతాల్లో అక్రమంగా క్రాకర్లు నిల్వ చేయడంపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రమాణాలు పాటించకుండా నిల్వలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

# యాదాద్రి భువనగిరి జిల్లాలో ఐఏఎస్-- ఐపీఎస్ అధికారుల ఆదర్శ వివాహం



**హైదరాబాద్, జనవరి, 24,(డిడి9వార్త న్యూస్):-** యాదాద్రి భువనగిరి జిల్లాలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల వివాహం ఆదర్శంగా నిలిచింది. చౌటుప్పల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎలాంటి ఆడంబరం లేకుండా అధికారులు రిజిస్టర్ వివాహం చేసుకున్నారు. చౌటుప్పల్ మండలం లింగారెడ్డిగూడెంకి చెందిన యువ ఐపీఎస్ అధికారి శేషాద్రిని రెడ్డిని, కడప జిల్లాకు చెందిన ఐఏఎస్ అధికారి శ్రీకాంత్ రెడ్డి వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం శేషాద్రిని రెడ్డి కుత్బుల్లాపూర్ డీసీపీగా విధులు నిర్వహిస్తుండగా, శ్రీకాంత్ రెడ్డి ప్రస్తుతం ఐఏఎస్ శిక్షణలో ఉన్నారు. సాధారణ ప్రజలకు ఆదర్శంగా నిలిచే విధంగా ఎలాంటి హంగులు, ఆర్భాటాలు లేకుండా జరిగిన ఈ వివాహానికి పలువురు ఉన్నతాధికారులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

# రోడ్డుపై వెళ్ళునప్పుడు జాగ్రత్తగా భద్రంగా వెళ్లి ప్రాణాలు కాపాడుకోవాలి

**-పిల్లలచే ప్రదర్శనద్వారా అవగాహన**









**బజార్ హత్నూర్, జనవరి, 24(డిడి9వార్త న్యూస్):-** బజార్హత్నూర్ మండల కేంద్రంలోని శివాజీ కూడలి వద్ద 'అరైవ్ – అలైవ్ 'కార్యక్రమంను శనివారం రోజు బజార్ హత్నూర్ ఎస్ఐ సంజయ్ కుమార్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ప్రదర్శన విన్యాసాల ద్వారా రోడ్డు భద్రత పై అవగాహనను కల్పించారు. రోడ్డు భద్రత మాసోత్సవాలు జరుపుతున్న నేపథ్యంలో సెల్ ఫోన్ మాట్లాడు గానీ, ఎల్మెట్ లేకుండా, అధిక పరిమితితో నిండిన వాహనాలు,బైక్లునడుప కూడదని,రోడ్డు పైన కాలి నడకలో వెళ్ళు నప్పుడు కూడా రోడ్డు పై వాహనాలు రాకపోకలు గమనించి, ఫోన్లలో నిమగ్నం కాకుండా ఉండాలని తెలిపారు. ఈ విధంగా నడిపించే వారు రోడ్డుప్రమాదంలకు గురి అయి విలువగలప్రాణాలుపోగొట్టుకుంటారని తెలిపారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, లైసెన్సు లేకుండా ఉండరాదని వివరశీగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐసంజయ్ కుమార్,విజయ్ కుమార్,ఇతర పోలీస్ సిబ్బంది, బజార్ హత్నూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుజె. భూమన్న,ఉపాధ్యాయ బృందశీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతులు పోలీసుల్లో బాధ్యతను పెంచుతాయి

**- నిజాయితీతో సేవలందించే పోలీసులకు గుర్తింపు తప్పక లభిస్తుంది**

**- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**



**కామారెడ్డి, జనవరి 24(డిడి9 వార్త):** పోలీసు శాఖలో పదోన్నతులు సిబ్బందిలో బాధ్యతాభావాన్ని మరింత పెంచుతాయని, రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాల్సిన అవసరం ఉందని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అన్నారు. సదాశివనగర్ పోలీస్ స్టేషన్?లో హెడ్ కానిస్టేబుల్?గా విధులు నిర్వహిస్తూ ఇటీవల ఏఎస్సై గా పదోన్నతి పొందిన డి. దేవరాజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆయనకు పదోన్నతి చిహ్నాలను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థలో క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వర్తించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవం లభిస్తాయని అన్నారు. పదోన్నతులు కేవలం హోదా మార్పు మాత్రమే కాదని, విధి నిర్వహణలో బాధ్యత మరింత పెరుగుతుందని స్పష్టం చేశారు. పదోన్నతి పొందిన సిబ్బంది తమ జీవనశైలిని మెరుగుపరుచుకుంటూ, ప్రజలకు మరింత చేరువగా ఉండి నిజాయితీతో సేవలు అందించాలని సూచించారు.

# బాలికల పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు









**బజార్ హత్నూర్, జనవరి,24(డిడి9వార్త న్యూస్):** జాతీయ బాలికల దినోత్సవా న్ని పురస్కరించుకొని మండల న్యాయ సేవాధికార సంస్థ బోథ్ అధ్వర్యంలో శనివారం రోజు బోథ్ మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోథ్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీ కే సందీప్ పాల్గొని మాట్లాడారు. బాలికలహక్కులు కాపాడబడాలంటే పాఠశాల స్థాయి నుండే బాలికలుచట్టాలపైఅవగాహన కలిగి ఉండాలని ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బాలిక విద్య పోక్సో బాల్య వివాహాలు,సైబర్ క్రైమ్స్ సమానత్వ హక్కుల గురించి అవగాహనకల్పించారు. మొదటిసారి పాఠశాలకి వచ్చిన జడ్జిని పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాకప్పి సన్మానించారు. అనంతరం పాఠశాలలో ఆటల పోటీలలో భాగంగా విద్యార్థుల సెటిల్ క్రీడా ఆటను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏజిపి పంద్రం శంకర్,సీనియర్ న్యాయవాది మోహన్ రావ్, కౌ ం వ ం ్మ రి విజయ్ కుమార్, దమ్మాపాల్, బోథ్ సిఐ గురుస్వామి,ఎస్ఐ పురుషోత్తం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆత్రం శంకర్,పాఠశాల ఉపాధ్యాయ బృందం,సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సాలూరలో శతాధిక వృద్ధురాలు సాయవ్వ కన్నుమూత



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 24(డీడీ9 వార్త) :** సాలూర మండల కేంద్రానికి చెందిన సంగీపు సాయవ్వ (102) శుక్రవారం సాయంత్రం కన్నుమూశారు. గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆమె.. తన నివాసం లోనే ప్రశాంతంగా తుదిశ్వాస విడిచారు. సాయవ్వకు ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. శతాధిక వయసు పైబడినప్పటికీ ఆమె చివరి వరకు చురుగ్గా ఉండేవారని, గ్రామస్థులతో ఎంతో ఆప్యాయంగా ఉండేవారని స్థానికులు గుర్తు చేసుకున్నారు. ఒకే కుటుంబంలో నాలుగు తరాలను చూసిన ఘనత ఆమెది. సాయవ్వ మరణవార్త తెలియడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. శనివారం జరిగిన ఆమె అంత్యక్రియలకు గ్రామస్థులు, బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై నివాళులర్పించారు.

# ఆశీర్వదించండి. అభివృద్ధి చేసి చూపిస్తా

**- 2వ వార్డు ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించండి - బాసం సంతోష్ కుమార్**



**బాన్సువాడ, జనవరి 24(డిడి9 వార్త):** బాన్సువాడ మున్సిపాలిటీకి త్వరలో జరగనున్న ఎన్నికల్లో భాగంగా 2వ వార్డు ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని కాంగ్రెస్ యువ నాయకుడు బాసం సంతోష్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తన తండ్రి, స్వర్గీయ బాసం రాజులు సుమారు 30 ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ స్థానిక ప్రజలకు అనేక సేవలు అందించారని గుర్తు చేశారు. రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ వెంటే ఉంటూ, 2వ వార్డు ప్రజల సాధకబాధకాలు తెలుసుకుంటూ, సమస్యలు ఎదురైతే స్వయంగా వారి ఇంటికి వెళ్లి పరిష్కరించిన నాయకుడిగా తన తండ్రిని ఆయన స్మరించారు. తాను కూడా తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ, పద్మశాలి బిడ్డగా ఈసారి రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్?గా అవకాశం కల్పిస్తే మరింత సమర్థవంతంగా సేవలు అందిస్తానని తెలిపారు. 2వ వార్డు ప్రజల సమస్యలపై పూర్తిస్థాయి అవగాహన ఉందని, పెద్దలు ఆశీర్వదించి అవకాశం ఇస్తే స్థానికంగా ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. తన తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ, నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమై మంచి పేరు, ప్రఖ్యాతులు సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతానని తెలిపారు. రిజర్వేషన్ కలిసి రావడంతో పార్టీ పెద్దలకు విజ్ఞప్తి చేసినట్లు పేర్కొంటూ, ప్రజాసేవకు తనకు అవకాశం కల్పించాలని కోరారు. గతంలో సేవా కార్యక్రమాలతో పాటు, ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ఇంటింటికి చేరవేయడంలో చురుకుగా పాల్గొన్నానని తెలిపారు. యువకుడిగా మరింత ఉత్సాహంతో ప్రజా సంక్షేమం కోసం పని చేసే అవకాశం ఇవ్వాలని 2వ వార్డు ప్రజలను ఆయన కోరారు.

# బోధన్ మున్సిపల్ బరిలో జాగృతి 38 వార్డుల్లోనూ పోటీ



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 24(డీడీ9 వార్త) :** రాబోయే బోధన్ మున్సిపల్ ఎన్నికల వేళ రాజకీయ సమీకరణాలు ఊపందుకుంటున్నాయి. ఎన్నికల బరిలో తాము కూడా నిలుస్తున్నట్లు జాగృతి పార్టీ ప్రకటించింది. శనివారం బోధన్ పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ నాయకుడు రజాక్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీలోని మొత్తం 38 వార్డుల్లోనూ తమ అభ్యర్థులను పోటీకి నిలబెట్టాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఎన్నికల కమిషన్ తమ పార్టీకి సింహం గుర్తును కేటాయించిందని రజాక్ తెలిపారు. జాగృతి పార్టీ తరపున వార్డు కౌన్సిలర్ అభ్యర్థులుగా పోటీ చేయాలనుకునే ఉత్సాహవంతులు తమను సంప్రదించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. పట్టణాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే అజెండాగా ప్రజల ముందుకు వెళ్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో జాగృతి పార్టీ నాయకులు ప్రవీణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో లిటిల్ స్కాలర్ స్కూల్ రేడియో హౌస్ సందర్శించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్












**కామారెడ్డి, జనవరి 24(డిడి9 వార్త):** కామారెడ్డి పట్టణంలోని లిటిల్ స్కాలర్ స్కూల్లో ఏర్పాటు చేసిన రేడియో హౌస్ను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా రేడియో హౌస్?లోని విద్యార్థులు నిర్వహించిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన పాల్గొని, విద్యార్థులకు ప్రోత్సాహకరమైన సందేశాలు అందించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, మాట్లాడే నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో ఇలాంటి రేడియో హౌస్ కార్యక్రమాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. పుస్తకాల చదువుతో పాటు ప్రాక్టికల్ నాలెడ్జ్ కూడా అవసరమని, చిన్న వయసులోనే మీడియా పరిజ్ఞానం అలవర్చుకోవడం భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. లిటిల్ స్కాలర్ స్కూల్?లో విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం యాజమాన్యం, ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమని ప్రశంసించారు. ఈ దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో కష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. చివరిగా విద్యార్థులను ఆయన ఆత్మీయంగా అభినందించి, ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పాఠశాల బృందం ఉన్నారు.

# కామారెడ్డి అభివృద్ధియే నా ధ్యేయం

**- కామారెడ్డి అభివృద్ధికి షబ్బీర్ అలీ బలమైన పునాది**
**రూ.65.80 కోట్లతో అమృత్--2.0 పనులకు శంకుస్థాపన**
**మాటలు కాదు.పనులే నా రాజకీయ గుర్తింపు**









**కామారెడ్డి, జనవరి 24(డిడి9 వార్త):** కామారెడ్డి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నిలిపే దిశగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కీలక ముందడుగు వేశారు. పట్టణ ప్రజల తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు మౌలిక సదుపాయాల విస్తరణే లక్ష్యంగా రూ.65 కోట్ల 80 లక్షల వ్యయంతో అమృత్--2.0 పథకం కింద చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ప్రజల అవసరాలే కేంద్రంగా, రాజకీయాలకు అతీతంగా అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్నానని ఈ సందర్భంగా షబ్బీర్ అలీ స్పష్టం చేశారు.తాగునీటికి ప్రాధాన్యం -- పట్టణానికి నాలుగు భారీ ట్యాంకులుపెరుగుతున్న జనాభా అవసరాలను దృష్టిలో పెట్టుకొని తాగునీటి సరఫరాను పటిష్టం చేయడమే లక్ష్యంగా నాలుగు నూతన భారీ నీటి ట్యాంకుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.ఇస్లాంపుర కాలనీ -- 5 లక్షల లీటర్ల సామర్థ్యం (రూ.1.02 కోట్లు),లిటిల్ స్కాలర్ స్కూల్ ప్రాంతం -- 5 లక్షల లీటర్ల సామర్థ్యం (రూ.1.03 కోట్లు),గ్రీన్ సిటీ కాలనీ - 5 లక్షల లీటర్ల సామర్థ్యం (రూ.1.02 కోట్లు),డ్రైవర్స్ కాలనీ - 5 లక్షల లీటర్ల సామర్థ్యం (రూ.1.02 కోట్లు),ఇదే సందర్భంగా వికాస్ నగర్, లింగాపూర్ వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులను కూడా ప్రారంభించడం విశేషం.అభివృద్ధే రాజకీయా లకు అసలైన ప్రమాణంఏర్పాటు చేసిన సభలో షబ్బీర్ అలీ మాట్లాడుతూ,ప్రభుత్వాలు మారవచ్చు... వ్యక్తులు మారవచ్చు... కానీ ప్రజల కోసం చేసిన అభివృద్ధి పనులు మాత్రం చరిత్రలో నిలిచిపోతాయి అని వ్యాఖ్యానించారు.రాజకీయం అనేది కేవలం అధికారానికి కాదు, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికేనని, నీతి--నిజాయితీలతో కూడిన పాలన ద్వారానే ప్రజల విశ్వాసం సంపాదించగలమని పేర్కొన్నారు .కులం, మతం పేరుతో రాజకీయాలు చేయడం నా తత్వం కాదు. అభివృద్ధిలో వివక్షకు చోటు లేదు. ప్రతి వర్గానికి సమానంగా ఫలాలు అందాలన్నదే నా సంకల్పం అని స్పష్టం చేశారు.మాటలకు కాదు... పనులకు ఓటుకామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి తాను పూర్తిగా కట్టుబడి ఉన్నానని, హామీలతో కాదు ఫలితాలతోనే ప్రజల ముందుకు వస్తానని షబ్బీర్ అలీ ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు

## సర్వపూర్ దీండి 10వ రోజు పండరిపూర్ పాదయాత్ర ఘనంగా నిర్వహణ



**బాన్సువాడ, జనవరి 24(డిడి9 వార్త):** బాలరాజ్ మహారాజ్ ఆధ్వర్యంలో గత 13సంవత్సరాలుగా నిరంతరంగా కొనసాగుతున్న సర్వపూర్ దీండి--పండరిపూర్ పాదయాత్ర భక్తిశ్రద్ధలతో ముందుకు సాగుతోంది. ఈ పాదయాత్ర 10వ రోజుకు చేరుకోగా, విఠలుని నామస్మరణ, భజనలు, కీర్తనల మధ్య భక్తులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.ఈ పాదయాత్రలో సంగోజిపేట్ గ్రామానికి చెందిన శ్రీకాంత్, సంజువ్ రావు, అంజ గౌడ్, ప్రశాంత్, ఇప్పల అంజయ్యతో పాటు భజన మండలి సభ్యులు పాల్గొన్నారు. మార్గమధ్యంలో గ్రామ ప్రజలు భక్తులకు ఆతిథ్యం అందిస్తూ, సహకారం అందించడంతో పాదయాత్ర ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతోంది.ఈ పాదయాత్ర భక్తి భావాన్ని పెంపొందిస్తూ, సమాజంలో ఆధ్యాత్మిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోందని భక్తులు పేర్కొన్నారు.

## బాన్సువాడలో అమానవీయ ఘటన ఆర్టీసీ బస్టాండ్ బాత్రూమ్‌లో నవజాత శిశువు మృతదేహం



**బాన్సువాడ, జనవరి 24(డిడి9 వార్త):** బాన్సువాడ పట్టణంలో హృదయ విదారకమైన అమానవీయ ఘటన చోటుచేసుకుంది. నవమాసాలు మోసి మాతృత్వాన్ని అనుభవించాల్సిన ఓ మహిళ, అప్పుడే పుట్టిన నవజాత శిశువును ఆర్టీసీ బస్టాండ్ బాత్రూమ్?లో వదిలి వెళ్లిన ఘటన కలకలం రేపింది.బస్టాండ్ బాత్రూమ్?ను శుభ్రం చేసేందుకు వెళ్లిన సిబ్బంది అక్కడ మృతి చెందిన నవజాత శిశువును గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలనలు చేపట్టారు.శిశువు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి, శిశువును అక్కడ వదిలి వెళ్లిన మహిళ ఎవరో గుర్తించే దిశగా దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.ఈ అమానవీయ ఘటన బాన్సువాడ పట్టణంలో తీవ్ర ఆవేదనకు, విషాదానికి కారణమైంది.

# కామారెడ్డిలో ట్రిబుల్ ఇంజన్ సర్కారు రావాలి

**ముున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ కౌన్సిలర్లను గెలిపించాలి-**
**ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి**







**కామారెడ్డి, జనవరి 24(డిడి9 వార్త):** రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో జిల్లా మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహి ంచారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కామారెడ్డిలో ట్రిబుల్ ఇంజన్ సర్కారు రావాలంటే ప్రతి వార్డులో బీజేపీ కౌన్సిలర్లను గెలిపించి, బీజేపీ అభ్యర్థిని చైర్మెన్?గా చేయాలని అన్నారు. అలా జరిగితే ఎమ్మెల్యే తో కలిపి ట్రిబుల్ ఇంజన్ సర్కారు ఏర్పడి, ఎలాంటి ఆటంకాలు లేకుండా అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.కామారెడ్డి జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో బీజేపీ గట్టి పోటీ ఇస్తోందని, ప్రతి వార్డులో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్మాత్మకంగా తీసుకొని పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## తాగి తోలితే కటకటాలే 13 మందికి జైలు శిక్ష



**నిజామాబాద్ జిల్లా జనవరి 24(డీడీ9 వార్త) :** మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వారిపై పోలీసులు కొరడా ఝులిపిస్తున్నారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గత వారం రోజులుగా నిర్వహించిన స్పెషల్ డ్రైవ్?లో భారీగా కేసులు నమోదయ్యాయి. కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లతో పాటు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ నెల 19 నుండి 23వ తేదీ వరకు ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో మద్యం మత్తులో పట్టుబడిన 158 మందిపై కేసులు నమోదు చేసినట్లు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐపీఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టుబడిన నిందితులను పోలీసులు సంబంధిత కోర్టుల్లో హాజరుపరచగా, న్యాయమూర్తులు కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. 158 మందికి కలిపి మొత్తం రూ.14 లక్షల 50 వేలు జరిమానా విధించడంతో పాటు నిబంధనలు తీవ్రంగా ఉల్లంఘించిన 13 మందికి వారం రోజుల పాటు జైలు శిక్ష విధించినట్లు సీపీ వెల్లడించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని సీపీ సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవించి అమాయకులు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు తమ వెంట వాహనానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను తప్పనిసరిగా ఉంచుకోవాలని, తనిఖీల సమయంలో పోలీసులకు సహకరించాలని కోరారు. నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

# ప్రైవేట్ స్కూళ్లలో అక్రమాలు ఆపాలి

- **నిబంధనలు ఉల్లంఘిస్తే ఊరుకోం**
- **ఫిట్‌నెస్ లేని వాహనాలను సీజ్ చేయాలి**
- **బోధన్ విద్యార్థి సంఘాల జేఏసీ హెచ్చరిక**



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 24(డీడీ9 వార్త) :** ప్రైవేట్ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడే ఫిట్?నెస్ లేని వాహనాలను నడపకూడదని బోధన్ విద్యార్థి సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. శనివారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ డి.నాగరాజ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బోధన్ డివిజన్ వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో యాజమాన్యాలు విఫలమయ్యాయని మండిపడ్డారు. అధిక ఫీజుల పేరిట సాగిస్తున్న దోపిడీని అరికట్టాలని కోరారు. ఇటీవల సాయి ప్రసన్న పాఠశాల వ్యాన్ ప్రమాదానికి గురైన ఘటనను ప్రస్తావిస్తూ, భద్రత లేని వాహనాల్లో విద్యార్థులను తరలించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిట్?నెస్ లేని బస్సులు, వ్యాన్లు, ఆటోలను నడిపితే కఠిన చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి అన్-ఫిట్ వాహనాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే మార్చి 10 నుండి జరగనున్న పరీక్షల్లో కేవలం ర్యాంకుల కోసమే కొన్ని విద్యాసంస్థలు మాస్ కాపింగ్?కు పాల్పడే అవకాశం ఉందని, దీనివల్ల కష్టపడి చదివే విద్యార్థులు నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ విద్యాసంస్థ అయినా అక్రమాలకు పాల్పడితే విద్యార్థి సంఘాలుగా అడ్డుకుంటామని హెచ్చరించారు.హెచ్ఆర్సీ కమిషనర్?ను కలుస్తాం.విద్యాసంస్థల పూర్తి వివరాల కోసం త్వరలోనే హైదరాబాద్?లో సమాచార హక్కు చట్టం కమిషనర్?ను కలవనున్నట్లు జేఏసీ నాయకులు తెలిపారు. పాఠశాలల్లో పనిచేసే సిబ్బందికి పీఎఫ్, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, నిబంధనల ప్రకారం తరగతులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు యన్.బాల్ రాజ్, తల్లారే సంజయ్, మావురం శ్రీకాంత్, రాజు, గంగా ప్రసాద్, ఉదయ్, సంజీవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర వైద్య సేవల్లో నిర్లక్ష్యం వద్దు



**నిజామాబాద్ జిల్లా జనవరి 24(డీడీ9 వార్త) :** ప్రజలకు అత్యవసర సమయాల్లో ప్రాణదాతగా నిలిచే 108 అంబులెన్స్ సేవల్లో సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని 108 ప్రోగ్రామ్ మేనేజర్ జనార్ధన్ సూచించారు. శనివారం జక్రాన్?పల్లి మండల కేంద్రంలోని 108 అంబులెన్స్?ను ఈఎంఈ స్వరాజ్?తో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనంలోని అత్యవసర మందుల నిల్వలు, ఆక్సిజన్ సిలిండర్ల పనితీరు, స్ట్రెచర్లు మరియు ఇతర వైద్య పరికరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డుల నిర్వహణను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులను ఆసుపత్రికి తరలించే క్రమంలో ప్రతి నిమిషం విలువైనదని, విధుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని స్పష్టం చేశారు. వాహనాన్ని ఎప్పటికప్పుడు కండిషన్?లో ఉంచుకోవాలని, పిలుపు వచ్చిన వెంటనే స్పందించి బాధితులకు అండగా నిలవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది పాల్గొన్నారు

# ముున్సిపల్ పోరులో బీసీలకే పెద్దపీట : మాజీ ఎమ్మెల్యే హామీ



**నిజామాబాద్ జిల్లా జనవరి 24(డీడీ9 వార్త) :** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బీసీ అభ్యర్థులకు 50 శాతం సీట్లు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కోరారు. శనివారం నిజామాబాద్ నగరంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో నగర మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, పార్టీ నగర అధ్యక్షుడు సిర్ప రాజులను బీసీ సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ మాట్లాడుతూ.. జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు ప్రస్తుతం ఉన్న 32 శాతం రిజర్వేషన్లు ఏమాత్రం సరిపోవన్నారు. గతంలో తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రయత్నిస్తే, కొందరు బీసీ వ్యతిరేకులు కోర్టుకు వెళ్లడం వల్ల అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, జనరల్ స్థానాల్లో బీసీలకు సగం సీట్లు ఇచ్చి రాజకీయంగా ఆదుకోవాలని కోరారు. బీసీ సంఘాల విన్నపంపై మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా సానుకూలంగా స్పందించారు. ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బీసీలకు దాదాపు 60 నుంచి 70 శాతం వరకు సీట్లు కేటాయిస్తామని భరోసా ఇచ్చారు. బీసీల రాజకీయ ఎదుగుదలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అన్ని పార్టీల కంటే ఎక్కువగా బీసీలకే ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు. బిగాల గణేష్ గుప్తా ఇచ్చిన హామీపై బీసీ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు బుస్స ఆంజనేయులు, దర్శనం దేవేందర్, బగ్గలి అజయ్, సాయి బసవ, వాసం జయ, రేఖ, పద్మ గోపాల్, మాకు రవి, బాలన్న, ఆర్టీసీ శ్రీనివాస్, ఆర్టీసీ దయానంద్, సత్యనారా యణ, బీఆర్ఎస్ నాయకులు నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సత్య ప్రకాష్, సుజిత్ సింగ్ ఠాకూర్ పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలి

**నిజామాబాద్ జిల్లా జనవరి 24(డీడీ9 వార్త) :**
ప్రభుత్వ విద్యార్థినిల వసతి గృహాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు అన్నారు. శనివారం భీమ్?గల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాని(కేజీబీవీ)ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులను సందర్శించి, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. పాఠ్యాంశాల పురోగతిని, ఉపాధ్యాయుల బోధనా తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల వసతి గదులు, కిచెన్ షెడ్లను పరిశీలించి, భోజన నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి మంచి ఫలితాలు సాధించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సంతోష్ ఇంచార్జి ప్రిన్సిపల్ గోదావరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# బాలికల రక్షణే సమాజ బాధ్యత : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నిజామాబాద్ జిల్లా జనవరి 24(డీడీ9 వార్త) :** బాలికల పట్ల సమాజంలో ఉన్న వివక్షను రూపుమాపి, వారి అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. శనివారం జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాత కలెక్టరేట్ గ్రౌండ్ వద్ద కలెక్టర్ జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా బాలికలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలన్నారు. బాల్య వివాహాలను అడ్డుకోవాలని, ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించి వారిని స్వశక్తితో ఎదిగేలా ప్రోత్సహించాలని సూచించారు. భేటీ బచావో – భేటీ పడావో నినాదం కేవలం మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాలని కోరారు. పాత కలెక్టరేట్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ నగరంలోని ప్రధాన వీధుల మీదుగా సాగి న్యూ అంబేద్కర్ భవన్ వరకు చేరుకుంది. ర్యాలీ పొడవునా విద్యార్థినులు, అంగన్?వాడీ కార్యకర్తలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ బాలికల హక్కులపై నినదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, విద్యాశాఖ ప్రతినిధులు, వివిధ పాఠశాలల విద్యార్థినులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భీంగల్ మున్సిపల్ బరిలో జనసేన

**నిజామాబాద్ జిల్లా జనవరి 24(డీడీ9 వార్త) :**
భీంగల్? మున్సిపాలిటీలో రాజకీయ మార్పు లక్ష్యంగా జనసేన పార్టీ తమ వ్యూహాలకు పదును పెట్టింది. రాబోయే ఎన్నికల్లో మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల నుంచి పార్టీ అభ్యర్థులను బరిలోకి దించుతున్నట్లు ఆ పార్టీ ముఖ్య నాయకులు ప్రకటించారు. శనివారం భీంగల్?లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజా సమస్యలపై అవగాహన, నిబద్ధతతో పనిచేసే అభ్యర్థులను ఎంపిక చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని నేతలు తెలిపారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల నుంచి పోటీ చేసేందుకు ఆసక్తి గల వారు తక్షణమే స్థానిక పార్టీ కార్యాలయంలో సంప్రదించి, తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. అవినీతి రహిత పాలనను అందించడం, స్థానిక సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా జనసేన ఈ ఎన్నికల్లో ముందుకు వెళ్తోందని స్పష్టం చేశారు. మార్పును కాంక్షించే వారు, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండేవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ బాల్కొండ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ శివసారి ఫణింద్ర, భీంగల్ మండల కో-ఆర్డినేటర్ డాక్టరు శ్రీకాంత్ రామావత్, నాయకులు బి. దిలీప్, దామ నవీన్, ప్రసన్న, రమేష్ పాల్గొన్నారు.




# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి, జనవరి 24(డిడి9 వార్త):**
జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు వార్డులను సందర్శించి అక్కడి మౌలిక వసతులు, రోగులకు అందుతున్న వైద్య సేవలపై సమగ్రంగా పరిశీలించారు.
తనిఖీ సందర్భంగా కలెక్టర్ నేరుగా రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యం, భోజనం, పరిశుభ్రత, ఇతర సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలో రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన సేవలు అందించాలన్నారు.ఆసుపత్రిలోని అన్ని విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, వైద్య సేవల నాణ్యత పెంపొందించడమే లక్ష్యంగా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు.ఈ తనిఖీలో ఆర్డీవో వీణ, మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్, ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారులకు ట్రాఫిక్ పాఠాలు

- బోధన్‌లో ఘనంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమం
- సిగ్నల్స్ ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన
- నిబంధనలు పాటిస్తేనే భద్రత: ఏసీపీ శ్రీనివాస్





**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 24(డీడీ9 వార్త) :**
రహదారి నిబంధనలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలలో అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యక్షంగా ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రదర్శన :పట్టణంలోని రాకాసిపేట్ లో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ట్రాఫిక్ సిగ్నల్స్, వాహనాలను ఏర్పాటు చేసి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. రహదారిపై ఎలా నడవాలి. సిగ్నల్స్ పడినప్పుడు ఎలా స్పందించాలి అనే అంశాలను విద్యార్థులకు కళ్లకు కట్టినట్లు వివరించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ వెంకట నారాయణ మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నతనం నుంచే ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన పెంచుకోవాలని, హెల్మెట్ ధరించడం రోడ్డు దాటేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులకు కూడా వివరించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల శాతాన్ని తగ్గించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ఈ అవగాహన సదస్సులు నిర్వహిస్తోందని ఏసీపీ తెలిపారు. పాఠశాల దశలోనే రోడ్డు భద్రతపై అవగాహన ఉంటే భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్?స్పెక్టర్ శ్రీనివాస్, సీఐ వెంకట నారాయణ, ఎస్సై భాస్కర చారి, పాఠశాల కరస్పాండెంట్ కొడాలి కిషోర్, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్రం మొండివైఖరిపై కార్మిక పోరు

- ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి
- లేబర్ కోడ్లు, విద్యుత్ బిల్లుల రద్దు కోసం ఐక్యంగా కదలాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ పిలుపు




**నిజామాబాద్ జిల్లా జనవరి 24(డీడీ9 వార్త) :**
కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడారు.ఈ సందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ.. కేంద్రం కార్మిక చట్టాలను తుంగలో తొక్కి, యజమానులకు లాభం చేకూర్చేలా నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం దారుణమన్నారు. దశాబ్దాల పోరాట ఫలితంగా సాధించుకున్న హక్కులను ఈ ప్రభుత్వం కాలరాస్తోందని మండిపడ్డారు. విద్యుత్ సవరణ బిల్లు పేరుతో సామాన్యులపై భారాలు మోపేందుకు కేంద్రం కుట్ర చేస్తోందని, దీనిని అడ్డుకోవడానికి కార్మిక లోకం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాబోయే సమ్మెలో కార్మికులతో పాటు రైతులు, వ్యవసాయ కూలీలు, స్కీమ్ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్రానికి బుద్ధి చెప్పాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాన్ని నిలిపివేయాలని, కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. ఫిబ్రవరి 12న జిల్లాలో అన్ని పరిశ్రమలు, కార్యాలయాలు బంద్ అయ్యేలా కార్మికులను చైతన్యపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై ముమ్మర శిక్షణ

**నిజామాబాద్ జిల్లా జనవరి 24(డీడీ9 వార్త) :**
రాబోయే మున్సిపల్ ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు సర్వసన్నద్ధంగా ఉండాలని అదనపు కలెక్టర్ అంకిత్ అన్నారు. శనివారం నిజామాబాద్?లోని కంఠేశ్వర్ పాలిటెక్నిక్ కళాశాలలో రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన ప్రత్యేక శిక్షణ తరగతులకు ఆయన మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రక్రియలో నామినేషన్ల స్వీకరణ నుండి ఫలితాల వెల్లడి వరకు ప్రతి దశ అత్యంత కీలకమని పేర్కొన్నారు. మాస్టర్ ట్రైనర్లు అధికారులకు ఎన్నికల నియమావళి, ఓటింగ్ యంత్రాల వినియోగం, ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు ఎప్పటికప్పుడు తాజా నిబంధనలను తెలుసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలని మాస్టర్ ట్రైనర్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, ఎన్నికల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో మన్మథ స్వామి జయంతి

- ఏక చక్రేశ్వర ఆలయంలో విశేష పూజలు
- వసంత పంచమి పురస్కరించుకుని వీరశైవ సమాజం ఆధ్వర్యంలో ఉత్సవాలు
- ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని ప్రముఖుల పిలుపు







**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 24(డీడీ9 వార్త) :**
బోధన్ పట్టణంలోని శ్రీ ఏక చక్రేశ్వర శివాలయంలో శనివారం వీరశైవ ఆరాధ్య గురువులు, ధర్మ ప్రబోధకులు సంత్ శిరోమణి శ్రీ మన్మథ స్వామి 466వ జయంతోత్సవాన్ని వీరశైవ సమాజం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. సాయం సంధ్యా సమయంలో మన్మథ స్వామి చిత్రపటానికి డోలారోహణం, మంగళ నిరాజనాలు సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు ఆలపించిన కీర్తనలు, భజనలు అభంగాలతో శివాలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా వీరశైవ సమాజ ప్రముఖులు పురాణే అజయ్ కుమార్ మాట్లాడుతూ.. మన్మథ స్వామి రచించిన సంకీర్తనలు, అభంగాలు నేటికీ మానవ సమాజానికి ధర్మబోధ చేస్తున్నాయని కొనియాడారు. గురు--లింగ--జంగమ సిద్ధాంతాన్ని ప్రబోధించిన ఆయన, వీరశైవ సమాజానికి దిక్సూచిగా నిలిచారని పేర్కొన్నారు.ఈ ఉత్సవాన్ని వీరశైవ జంగమ లింగాయత సమాజ్ మరియు భజన మండలి సభ్యులు సంయుక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో జంగమ లింగాయత్ సమాజ్ అధ్యక్షులు నర్సింగ్ అప్ప లక్ష్మణరావు పటేల్, శంకర్ అప్ప యాదవ్ రావు పటేల్, సంగు పటేల్, శివ రాజు, నితిన్, రాచప్ప, చెన్నప్ప, పురాణే దిలీప్ కుమార్, మహిళా భక్తులు కమల, గంగాసాగర్, ప్రభావతి, జయశ్రీ పాల్గొన్నారు.

# డిగ్రీ ఫలితాల్లో ఉషోదయ ప్రభంజనం

**10/10 జీపీఏ సాధించిన నలుగురు విద్యార్థులు**
**వర్సిటీ పరిధిలో అత్యుత్తమ ప్రతిభ**
**విద్యార్థులను ఘనంగా సన్మానించిన కళాశాల డైరెక్టర్**



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 24(డీడీ9 వార్త) :**
తెలంగాణ యూనివర్సిటీ ఇటీవల విడుదల చేసిన డిగ్రీ ఫలితాల్లో పట్టణంలోని ఉషోదయ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా శనివారం కళాశాల ఆవరణలో విజేతలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ.. తెలంగాణ వర్సిటీ పరిధిలో డిగ్రీ మొదటి సంవత్సరంలో మొత్తం 6,090 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, తమ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులు 10/10 జీపీఏ సాధించి రికార్డు సృష్టించారని హర్షం వ్యక్తం చేశారు. డిగ్రీ ఫైనలియర్ ఫలితాల్లోనూ మరో విద్యార్థిని 10/10 జీపీఏ సాధించి కళాశాల కీర్తిని చాటిందని తెలిపారు. విద్యార్థుల కష్టానికి, అధ్యాపక బృందం అంకితభావానికి ఈ ఫలితాలే నిదర్శనమని సూర్య ప్రకాష్ కొనియాడారు. భవిష్యత్తులోనూ ఇదే తరహా ఫలితాలను సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దుతామన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను శాలువాలతో సన్మానించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సి పాల్ గంగాధర్, మహిళా కళాశాల ప్రిన్సిపల్ హరి కృష్ణ, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు భూసేకరణ వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నిజామాబాద్ జిల్లా జనవరి 24(డీడీ9 వార్త) :** జిల్లాలో మంజూరైన వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణాల కోసం అనువైన భూములను గుర్తించే ప్రక్రియను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్?లో అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు మరియు మున్సిపల్ అధికారులతో కలిసి జిల్లాలోని అభివృద్ధి పనుల పురోగతిపై ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆరోగ్య ఉపకేంద్రాలు, నర్సింగ్ కళాశాల మరియు అంగన్?వాడీ కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణానికి అనుమతులు వచ్చాయని తెలిపారు. స్థల సమస్య కారణంగా ఈ అభివృద్ధి పనులకు కేటాయించిన నిధులు ఎట్టిపరిస్థితుల్లోనూ ల్యాప్స్ కాకూడదని స్పష్టం చేశారు. ఇప్పటికే స్థల నిర్ధారణ పూర్తయిన చోట వెంటనే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు



తీసుకోవాలని సూచించారు. నిజామాబాద్ నగరం, బోధన్ పట్టణాల్లో భవన నిర్మాణాలకు సరిపడా ప్రభుత్వ స్థలాలు అందుబాటులో లేకపోతే, నగర శివారులో లేదా సమీప మం డలాల్లో అనువైన భూములను గుర్తించాలని రెవెన్యూ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ భూములు ఎక్కడైనా కబ్జాకు గురైతే సంబంధిత అధికారులనే బాధ్యులుగా పరిగణిస్తామని, కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చ రించారు. ప్రభుత్వ ఆస్తుల రక్షణలో నిర్లక్ష్యం వహించవద్దని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియా, నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్ర కుమార్, డీఆర్డీవో సాయా గౌడ్, నగరపాలక కమిషనర్ దిలీప్ కుమార్ అధికారులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

**నిజామాబాద్ జిల్లా జనవరి 24(డీడీ9 వార్త) :** ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులకు నిజామాబాద్ ఎస్సీ స్టడీ సర్కిల్ శుభవార్త చెప్పింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ అభ్యర్థులకు రైల్వే, బ్యాంకింగ్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ వంటి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ఇతర పోటీ పరీక్షలకు 5 నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఎస్సీ అభివృద్ధి శాఖ జిల్లా అధికారి రాజగంగారం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ పూర్తిగా ఉచితం, ఇది నివాసంతో కూడిన కోర్సు. అభ్యర్థులు ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. కుటుంబ వార్షిక ఆదాయం రూ. 3 లక్షలకు మించకూడదు. ఎంపికైన అభ్యర్థులకు ఫిబ్రవరి నుండి జూలై వరకు శిక్షణ ఇవ్వబడుతుంది. ఇందుకోసం అభ్యర్థులకు ఫిబ్రవరి 8న ప్రవేశ పరీక్ష నిర్వహించి, మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆన్?లైన్ ద్వారా www.tsstudycircle.co.అఅవెబ్‌సైట్‌లో ఈ నెల జనవరి 30 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు తమ వెంట ఆధార్ కార్డ్, కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, విద్యార్హత పత్రాలను ఉంచుకోవాలి. ఇతర వివరాల కోసం **99511 99460** లేదా **08462-245055** నంబర్లను సంప్రదించాలని కోరారు.

# గంజాయి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి: డి.ఎస్పి శ్రీనివాస్

**108 ద్విచక్ర వాహనాలు, 5 ఆటోలు 1 మ్యాక్స్ స్వాధీనం**

**డిడి 9వార్త గుడిహత్నూర్ :** యువకులు గంజాయి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్పి పోతారం శ్రీనివాస్ అన్నారు. శనివారం ఉదయం నుండి మండల కేంద్రంలో 70 మంది పోలీసు సిబ్బందితో కార్డెన్ అండ్ సర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల రక్షణ సంరక్షణ నిర్వహించడానికి కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సరైన ధ్రువపత్రాలు లేనటువంటి 108 ద్విచక్ర వాహనాలు 5 ఆటోలు ఒక మ్యాక్స్ వాహనాలను తాత్కాలికంగా స్వాధీన పరచుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ హెల్మెట్ ధరించి ప్రాణనష్టాన్ని తగ్గించాలన్నారు. గంజాయి నిర్మూలనకై ప్రత్యేకంగా ఆదిలాబాద్ నుండి నార్కోటిక్ జాగిలం రోమా తో తనిఖీలు నిర్వహించడం



జరిగిందన్నారు. మండలంలో ప్రజలు ఎలాంటి ఆసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా ఉండాలన్నారు. సీసీ కెమెరాల ప్రాధాన్యతను తెలియజేస్తూ వాటి ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మహిళల పట్ల గౌరవంగా వ్యవహరించాలన్నారు. గృహహింస చర్యలకు పాల్పడకుండా ఉండాలని సూచించారు. రాత్రి సమయంలో అనవసరంగా తిరగరాదన్నారు ఈవ్ టీజింగ్ మరియు మహిళలను వేధించడం లాంటివి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు అంజమ్మ, బి ప్రణయ్ కుమార్, ప్రేమ్ కుమార్, రమేష్ బండారి రాజు, ఎస్సై లు ఇమ్రాన్, పూజ ల పాల్గొన్నారు.

# ప్రమాదం లేకుండా ప్రయాణం చేయాలి - సీఐ తుల శ్రీధర్



**బాన్సువాడ,జనవరి 24(డిడి9 వార్త):** రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ప్రయాణం చేయాలని బాన్సువాడ సీఐ తుల శ్రీధర్ సూచించారు. శనివారం బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సాంస్కృతిక సారథి కళాకారుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అరైవ్--అలైవ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని హెచ్చరించారు. అతివేగం ప్రాణాపాయమని పేర్కొంటూ, పెద్దలు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కళాకారులు పాటలు, డప్పు చప్పుల ద్వారా రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు ఆకుల మహేందర్, రమేష్, రావు, నాగరాజు, లక్ష్మీనారాయణ, రాము, పోశెట్టి తిరుపతి, కాశీరాం నరేష్, సవిత, శిల్ప, దివ్య, లత పాల్గొన్నారు.

# కానిస్టేబుల్‌పై గంజాయి స్మగ్లర్ల దాడి

**- మాధవనగర్ వద్ద తనిఖీల్లో ఘాతుకం**

**- తీవ్ర గాయాలతో మహిళా కానిస్టేబుల్ సౌమ్య ఆసుపత్రికి తరలింపు**

**విధులు బహిష్కరించి ఎక్సైజ్ సిబ్బంది ఆందోళన**

**నిజామాబాద్ జిల్లా జనవరి 24(డీడీ9 వార్త) :** జిల్లా కేంద్రంలో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముఠా బరితెగించింది. తనిఖీల్లో భాగంగా కారును ఆపేందుకు ప్రయత్నించిన మహిళా ఎక్సైజ్ కానిస్టేబుల్?ను కారుతో ఢీకొట్టి ప్రాణాపాయ స్థితికి గురిచేసింది. ఈ ఘటన నిజామాబాద్ నగర శివారులోని మాధవనగర్ వద్ద శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. ఎక్సైజ్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోకి గంజాయి తరలిస్తున్నారన్న ముందస్తు సమాచారంతో ఎక్సైజ్ బృందం రూట్ వాచ్ నిర్వహించింది. అనుమానాస్పదంగా వస్తున్న కారును ఆపాల్సిందిగా కానిస్టేబుల్ జి.సౌమ్య (2024 బ్యాచ్) సంకేతం ఇచ్చారు. అయితే నిందితులు కారును ఆపకుండా వేగంగా ఆమెపైకి దూసుకెళ్లారు. కారు బలంగా ఢీకొనడంతో సౌమ్య రోడ్డుపై పడిపోయి తీవ్రంగా గాయపడ్డారు. నిందితుల కారు సమీపంలోని విద్యుత్ స్తంభాన్ని



ఢీకొనడంతో ఎక్సైజ్ సిబ్బంది అప్రమత్తమై నిర్మల్?కు చెందిన ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. తమ తోటి ఉద్యోగినిపై జరిగిన దాడిని నిరసిస్తూ ఎక్సైజ్ ఉద్యోగులు శనివారం ఆందోళనకు దిగారు. జిల్లా ఎక్సైజ్ కార్యాలయం ఎదుట విధులను బహిష్కరించి ధర్నా నిర్వహించారు. స్మగ్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, విధి నిర్వహణలో ఉన్న సిబ్బందికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. ప్రభుత్వమే చికిత్స ఖర్చులు భరిస్తుంది:ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ గాయపడిన సౌమ్యను ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, ఈఎస్ మల్లారెడ్డి పరామర్శించారు. మోస్రా మండలానికి చెందిన సౌమ్య నిరుడే విధుల్లో చేరారని, ఆమె చికిత్సకు అయ్యే పూర్తి ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని అయన ప్రకటించారు. ఈ ఘటనను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, నిందితులపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

# ఆసుపత్రిలో కానిస్టేబుల్‌ను పరామర్శించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నిజామాబాద్ జిల్లా జనవరి 24(డీడీ9 వార్త) :** విధి నిర్వహణలో గంజాయి స్మగ్లర్ల దాడికి గురై, తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ జి.సౌమ్యను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం పరామర్శించారు. నగరంలోని ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లిన కలెక్టర్.. సౌమ్య ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్యులతో మాట్లాడుతూ.. సౌమ్యకు అందుతున్న చికిత్స వివరాలను ఆరా తీశారు. అత్యుత్తమ వైద్య సేవలు అందించి ఆమె త్వరగా కోలుకునేలా చూడాలని ఆదేశించారు. అనంతరం సౌమ్య కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. విధి నిర్వహణలో ధైర్యసాహసాలు ప్రదర్శించిన సౌమ్యకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, అధైర్యపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. మత్తు పదార్థాల అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని, బాధ్యులైన స్మగ్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. పరామర్శలో ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు ఆసుపత్రి వైద్య బృందం పాల్గొన్నారు.

# దివ్యాంగ చిన్నారులకు ప్రభుత్వ ఫలాలు అందాలి

**- జిల్లా జడ్జి భరతలక్ష్మి, కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**- జిల్లా ఆసుపత్రిలో సదరం శిబిరం పరిశీలన**

**నిజామాబాద్ జిల్లా జనవరి 24(డీడీ9 వార్త) :** ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల పట్ల సమాజం మానవీయ కోణంలో స్పందించాలని, ప్రభుత్వ పథకాలు వారికి సకాలంలో అందేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భరతలక్ష్మి సూచించారు. శనివారం జిల్లా కేంద్ర ఆసుపత్రిలో న్యాయ సేవాధికార సంస్థ, డీఆర్డీఏ, విద్యాశాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదరం ప్రత్యేక వైద్య శిబిరాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. దివ్యాంగ చిన్నారులను




గుర్తించి వారికి అవసరమైన ధ్రువీకరణ పత్రాలను అందజేయడం ద్వారా ప్రభుత్వం కల్పించే పింఛన్లు, ఉపకరణాలు మరియు ఇతర సదుపాయాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ.. జిల్లాలోని అర్హులైన ప్రతి చిన్నారికి ఈ శిబిరం ద్వారా లబ్ధి చేకూర్చాలని అధికారులను ఆదేశించారు. శిబిరానికి వచ్చిన తల్లిదండ్రులతో మాట్లాడి, అందుతున్న సేవలపై ఆరా తీశారు. వైద్యులు, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి దివ్యాంగుల ధ్రువీకరణ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రతినిధులు, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్, డీఆర్డీఏ అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిభావంతమైన బాలికలకు ఇస్రో పర్యటన

**- ఈ నెల 28న శ్రీహరికోటకు 50 మంది విద్యార్థినుల బృందం**

**కామారెడ్డి,జనవరి 24(డిడి9 వార్త) :** జిల్లాలోని పదవ తరగతి చదువుతున్న ప్రతిభావంతమైన 50 మంది బాలికలను సతీష్ ధావన్ స్పేస్ రీసెర్చ్ సెంటర్ (ఇస్రో), శ్రీహరికోటకు ఈ నెల 28వ తేదీన పర్యటనకు పంపిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. గత ఏడాది అక్టోబర్ నెలలో నిర్వహించిన ఎంపిక పరీక్ష ఆధారంగా ఈ బాలికలను ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనకు విద్యార్థులతో పాటు 30 మంది ఉపాధ్యాయులు కూడా పాల్గొననున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతిక రంగాలపై అవగాహన, ఆసక్తి పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన వివరించారు. ఈ పర్యటనకు సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ డైరెక్టర్ ప్రత్యేకంగా అవకాశం కల్పించారని తెలిపారు. పర్యటన సందర్భంగా విద్యార్థులకు అవసరమైన రవాణా, భోజన వసతులు పూర్తిగా ఉచితంగా అందించబడతాయని వెల్లడించారు. ఈ నెల 29వ తేదీన ఇస్రోలోని లాంచింగ్ ప్యాడ్?తో పాటు ఇతర విభాగాలను విద్యార్థులు సందర్శించనున్నారు. అనంతరం 30వ తేదీన కామారెడ్డికి తిరిగి చేరుకుంటారని తెలిపారు. ఈ పర్యటన ఏర్పాట్ల బాధ్యతలను జిల్లా సైన్స్ అధికారి శ్రీయం సిద్ధిరాం రెడ్డి నిర్వహిస్తున్నారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.



# మున్సిపల్ బరిలో జాగృతి సింహం గుర్తుతో పోరు

**నిజామాబాద్ జిల్లా జనవరి 24(డీడీ9 వార్త) :** మున్సిపల్ ఎన్నికల వేళ తెలంగాణ రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణ జాగృతి నాయకులు, కార్యకర్తలు ఎన్నికల బరిలో నిలిచేందుకు ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక నిర్ణయం తీసుకున్నారు. జాగృతికి ప్రత్యేక పార్టీ గుర్తింపు, కామన్ సింబల్ లేకపోవడంతో కార్యకర్తల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీతో కలిసి ముందుకు సాగాలని నిశ్చయించారు. దశాబ్దాలుగా తెలంగాణ ఉద్యమంలో, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా ఉన్న జాగృతి క్యాడర్?కు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తే గుర్తులలో గందరగోళం ఏర్పడే అవకాశం ఉండటంతో, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి చెందిన సింహం గుర్తును తమ అభ్యర్థులకు కేటాయించాలని నిర్ణయించారు. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా జాగృతి అభ్యర్థులందరికీ ఒకే గుర్తు ఉండటంతో ప్రచారం



సులువవుతుందని భావిస్తున్నారు. ఈ నిర్ణయంతో మున్సిపల్ ఎన్నికల బరిలో తెలంగాణ వాద స్వరం మరింత బలంగా వినిపి ంచనుంది. కేవలం బోధన్?లోనే కాకుండా ఇతర పురపాలక సంఘాల్లోనూ జాగృతి నాయకులు సింహం గుర్తుతో తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. స్థానిక సమస్యలపై పోరాడే వారికే టికెట్లు ఇవ్వాలని, సింహం గుర్తు ద్వారా ఉద్యమ స్ఫూర్తిని చాటాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కవితక్క తీసుకున్న ఈ నిర్ణయంపై జాగృతి శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది.